batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

19 అక్టోబర్ 2026
సోమవారం

## టీఆర్‌పి విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభించిన సినీ నటి నిధి అగర్వాల్

2 లో

నిజామాబాద్ నగరంలోని టిఆర్ పి విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ఆదివారం సినీ నటి నిధి అగర్వాల్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధి అగర్వాల్ మాట్లాడుతూ నిజామాబాద్‌లో విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. టీఆర్పి విశిష్టలో సంప్రదాయ కళాత్మకతను ఆధునిక శైలితో మేళవించిన విభిన్నమైన డిజైన్లు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ



## చిత్తూ చిత్తుల బొమ్మ....
## శివుని ముద్దుల గుమ్మా...



- అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు
- బతుకమ్మ పూలతో అందంగా తీర్చిదిద్దిన ఆడపడుచులు
- ఆడిపాడి ఆనందంగా వీడ్కోలు పలికిన మహిళలు
- సంబురంగా సద్దుల బతుకమ్మ

2 లో



చిత్తూ చిత్తుల బొమ్మ.... శివుని ముద్దుల గుమ్మా ...బంగారు
బతుకమ్మ .శ్రీ గణ నాథుడా ఉయ్యాలో.... ఎలుక వాహన ఉయ్యాలో
పార్వతి పుత్రుడు ఉయ్యాలో... పాలించే దేవుడు ఉయ్యాలో...
అంటూ బతుకమ్మ వేడుకలు ఆటపాటలతో ఘనంగా సాగాయి.
నగరంలోని వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగను
ఘనంగా నిర్వహించారు. మహిళలు

– నిజామాబాద్ కల్చరల్, బతుకమ్మ



# కబ్జాలు తొలగించడం వరకేనా ?



- ఖిల్లా వద్ద 13 గుంటల భూమిని అరకోటికి ? అమ్మేసిందెవరూ?
- అధికార పార్టీ మాజీ కార్పొరేటర్‌కు రూ.50 లక్షలకు కుచ్చుటోపి
- కోట్ల రూపాయల శిఖం భూమిని చెరబట్టిన పచ్చపార్టీ నేత

2

నిజామాబాద్ నగరంలో ఈ నెల 15, 16 తేదిల్లో రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, నీటి పారుదల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన కబ్జాలను తొలగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు, టౌన్ ప్లానింగ్ అధికారులను జేసీబిలతో ఖిల్లా ప్రాంతంలో 13 గుంటల ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విడిపించారు. అదే మాదిరిగా అర్సపల్లి రామ్మూర్తి చెరువు వద్ద సుమారు 600 గజాల్లో జరిగిన కబ్జాను కూల్చివేశారు.

– నిజామాబాద్, బతుకమ్మ

## గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ సస్పెన్షన్ !

### . . . విధుల నిర్లక్ష్యం, విలేకరుల పై థర్డ్ డిగ్రీ ఆరోపణల నేపథ్యంలో శాఖాపరమైన చర్యలు

2 లో

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఆయనను సస్పెండ్ చేస్తూ మల్టీజోన్-1 ఐజీ, జోన్-3 రాజన్న ఇన్‌చార్జి డీఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐ శ్రీకాంత్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో పాటు, జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ వచ్చిన ఆరోపణలు ఈ చర్యలకు నేపథ్యంగా నిలిచాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టి ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

– రాజన్న సిరిసిల్ల, బతుకమ్మ



### చీట్టీ డబ్బులు చెల్లించాలని

## ఆమరణ నిరాహార దీక్ష

చిట్టీల డబ్బులు చెల్లించడం లేదంటూ ఓ బాధితుడు ఆమరణ నిరాహార దీక్షకు దిగాడు. తనకు రావాల్సిన డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని, పలుమార్లు దాడి చేశారని ఆరోపించాడు. ఈ ఘటన కామారెడ్డి మండలం అడ్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలం జనగామ గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన ప్రతాప్ వద్ద 5 లక్షల చిట్టీ వేయడం జరిగిందని, చిట్టి డబ్బులు పూర్తిగా కట్టడం జరిగిందని, చిట్టి గడువు ముగిసి 18 నెలలు గడిచిన చిట్టి

– కామారెడ్డి, బతుకమ్మ

మిగితా..2 లో



# కబ్జాలు తొలగించడం వరకేనా?

ఖిల్లా రోడ్డులో దాదాపు ఏడాది కాలంగా జరుగుతున్న కబ్జా ఉదంతాన్ని రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. రామ్మూర్తి చెరువు వద్ద చేపట్టిన 600 గజాల భూమి చుట్టు రేకుల షెడ్డును ఏర్పాటు చేసినా కన్నెత్తి చూడలేదు. దాంతో కబ్జారాయుళ్లు సంబంధిత భూమిని అమ్మకానికి పెట్టేశారు. రిజిస్ట్రేషన్ జరుగడమే తరువాయి అని కోట్ల రూపాయలకు బేరసారాలు నిర్వహించారు. అయితే ఈ విషయంపై ఫిర్యాదులు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించడంతో కోట్ల రూపాయల విలువైన భూములు కబ్జాదారుల చెర నుంచి విముక్తి అయ్యాయి. కానీ సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారా? అని సంశయాలు వ్యక్తమౌతున్నాయి. ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన నేతలు, వారి సన్నిహితుల ఆధ్వర్యంలో జరుగుతున్న కబ్జాలపై అధికార యంత్రాంగం చర్యలపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అధికార పార్టీ నేత చేపట్టిన కబ్జాను ఈ నెల 15న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించారు. నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ ఏడాది కాలంగా ఖిల్లా ఈద్గా ప్రాంతంలో 2545 సర్వే నంబర్ లోని 13 గుంటల భూమిని చెరబట్టాడు. సంబంధిత సర్వే నంబర్ లో 18 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా స్మశనం కాకుండా మిగిలిన స్థలం ఒకప్పుడు బల్దియా డంపింగ్ యార్డుగా ఉండేది. స్థానిక కాలనీకి చెందిన ఒక సీనియర్ నేత పక్కన ఉన్న ఒక పట్టా భూమి సంబం ధించిన దస్తావేజులతో డాక్యుమెంట్ తయారు చేసి ఏడాది కాలంగా దాన్ని చెరబట్టాడు. తనచేతికి మట్టి అంటకుండా మాజీ కార్పొరేటర్ ను ముందుంచి తతంగం నడిపారు. ఈ వ్యవహారంలో దాదాపు అర కోటి చేతులు మారినట్లు తెలిసింది. రిజిస్ట్రేషన్ జరుగడమే తరువాయి కోట్ల రూపాయల లాభం వస్తుందని, కొందరు సిండికేట్ గా మారి అధికార పార్టీ నేత చేతుల్లో అరకోటిని అప్పనంగా అప్పగించారు. అక్కడికి మీడియా రాకుండా చూస్తామని కొందరు దళారులు రూ.5 లక్షలు నొక్కేసినట్లు తెలిసింది. ప్రజా సంఘాలు అటువైపు వెళ్లొద్దని మేనేజ్ చేస్తామని, రిజిస్ట్రేషన్ జరుగగానే వాటాలు ఇస్తామని నమ్మబలికినట్లు తెలిసింది. కానీ చివరకు కలెక్టర్ చొరవతో కబ్జా చెర వీడడంతో 13 గుంటల భూమి కోసం లక్షలు పెట్టినవారు లబోదిబోమంటున్నారు. అధికార పార్టీ నేతను నమ్ముకుని లక్షల రూపాయలు పెట్టుబడిగా పెడితే ప్రభుత్వ భూమి అని అధికార యంత్రాంగం లాక్కోవడంతో గగ్గోలు పెడుతున్నారు. తాము పెట్టిన పెట్టుబడి తిరిగి ఇవ్వాలని ఒత్తిడి తెస్తుండడం గమనార్హం. నగర శివారులోని అర్సపల్లి రామ్మూర్తి చెరువు వద్ద సుమారు 600 గజాల స్థలాన్ని ఒక పచ్చపార్టీ నాయకుడు చెరబట్టినట్లు తెలిసింది. రామ్మూర్తి చెరువు సుమారు 29 ఎకరాల్లో విస్తరించి ఉండేది. నిజాంసాగర్ కాలువ ఏర్పాటుకు ముందే గొలుసుకట్టు చెరువు ద్వారా రామ్మూర్తి చెరువు నీళ్ళతో నిండి ఉండేది. రామ్మూర్తి చెరువు కింద అర్సపల్లి, మాలపల్లి, సారంగాపూర్, కసాబ్ గల్లి ప్రాంతాలకు చెందిన రైతుల వ్యవసాయ భూములు ఉండేవి. రామ్మూర్తి చెరువు పై భాగంలో ఇళ్ళు నిర్మాణం జరుగడంతో చెరువులోకి నీరు రావడం గగనంగా మారింది. అదే సమయంలో అర్సపల్లి ప్రాంతంలో సాగు తగ్గిపోవడంతో రామ్మూర్తి చెరువు కబ్జాలతో కుచించుకపోయింది. రెవెన్యూ రికార్డులో ఇప్పటికి 29 ఎకరాల భూమి శిఖం భూమిగా చూపుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో పచ్చపార్టీ తరపున ప్రజాప్రతినిధిగా చేసిన వ్యక్తి శిఖం భూమిలో దాదాపు 600 గజాల భూమి చుట్టురా పెన్సింగ్ వేయ డం విశేషం. మొన్నటి వరకు సమీపంలో 6వ టౌన్ పోలీస్ స్టేషన్ ఉన్నని రోజులు కబ్జాలకు బ్రేక్ పడింది. స్టేషన్ తరలించగానే మళ్ళీ అక్కడ కబ్జాల పరంపర పెరిగింది. గతంలో బల్దియా అధికారులు చెరువు శిఖంను కాపాడేందుకు వేసిన శిఖంను తొలగించి కబ్జాలు చేస్తున్నా రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుం డడం గమనార్హం. పేదలకు సంబంధిత భూములలో వార్డు బ్లాక్ లో రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు వాదనలున్నాయి.

# చిట్టీ డబ్బులు చెల్లించాలని ఆమరణ నిరాహార దీక్ష

డబ్బులు ఇవ్వకుండా ప్రతాప్ నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆరోపించారు. తనకు రావాల్సిన 4 లక్షల 30 వేల కోసం పలుమార్లు అడిగినా డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. డబ్బులు అడిగేందుకు ప్రతాప్ ఇంటికి వెళ్లిన సమయంలో పలుమార్లు తన పై దాడి చేశాడని ఆరోపించాడు. దీంతో విసిగిపోయిన సంతోష్ రెడ్డి.అడ్లూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమరణ నిరాహార దీక్షకు దిగాడు. తనకు న్యాయం చేసి,నాకు రావాల్సిన 4 లక్షల 30 వేల రూపాయలు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాడు.ఈ విషయం పై దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదనీ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో చేసేది ఏమి లేక ఆమరణ నిరాహార దీక్షకు దిగడం జరిగిందని పేర్కొన్నారు. నాకు న్యాయం జరిగే వరకు ఆమరణ నిరాహార దీక్షను విరమించేది లేదని పేర్కొన్నాడు.

# గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ సస్పెన్షన్ !

సస్పెన్షన్ కాలంలో ఎస్ఐ శ్రీకాంత్ ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా హెడ్క్వార్టర్స్‌ను విడిచి వెళ్లకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణల నేపథ్యంలో ఎస్ఐపై సస్పెన్షన్ వేటు పడటం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది.

## టిఆర్ పి విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభించిన సినీ నటి నిధి అగర్వాల్

ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ కు ప్రతి షోరూమ్ ప్రతి బ్రాండ్ రావడం ఎంతో గర్వంగా ఉందని మరిన్ని ఇతర బ్రాండ్లు హైదరాబాద్ తో సమానంగా నిజామాబాద్ లో ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్న వారికి ఉపాధి అవకాశాలు, పట్టణ అభివృద్ధి మరింత పెరగాలి అని తెలిపారు. తొడుపునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సంప్రదాయ ఆభరణాల తయారీ నైపుణ్యాన్ని ఆధునిక డిజైన్లతో సమన్వయం చేస్తూ అద్భుతమైన ఆభరణాల కలెక్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మహిళలు, పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బంగారు, వజ్రాభరణాలతో పాటు నెక్లెస్‌లు, బ్రాస్‌లెట్లు, చెవి ఆభరణాలు,ఉంగరాలు తదితర విస్తృత శ్రేణి ఆభరణాలు తమ షోరూమ్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. నైపుణ్యం కలిగిన కళాకారులు ప్రతి ఆభరణాన్ని ఎంతో శ్రద్ధతో, నైపుణ్యంతో ప్రత్యేకమైన డిజైన్లలో రూపొందిస్తారని తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తమకు నచ్చిన ప్రత్యేకమైన ఆభరణాలను



రూపొందించుకునేందుకు కస్టమైజ్డ్ జ్యువెలరీ డిజైన్ సేవలను కూడా అందిస్తున్నామని పాలభట్ల ఆనంద్ బాబు పేర్కొన్నారు. నిధి అగర్వాల్ రాకతో షోరూమ్ ప్రారంభోత్సవం సందడిగా మారింది. ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అభిమానులకు నిధి అగర్వాల్ ఆప్యాయంగా అభివాదం చేస్తూ సందడి చేయడంతో కార్యక్రమానికి మరింత ఆకర్షణ చేకూరింది.

# చిత్తూ చిత్తుల బొమ్మ.... శివుని ముద్దుల గుమ్మా





ఆటపాటలతో హోరెత్తించారు. 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కొలిచిన మహిళలు ఆఖరి రోజున మరింత ఉత్సాహంగా బతుకమ్మ ఆడి ఘనంగా వీడ్కోలు పలికారు. తొమ్మిది అంతరాలలో వివిధ రకాల పూలతో పేర్చి అందులో గౌరమ్మను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. గౌరమ్మకు నీటితో శుద్ధ స్నానము జరిపి పత్తి తో తయారు చేసిన వస్త్రాన్ని సమర్పించి, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పుష్పాలతో పూజలు నిర్వహించారు. వీధుల్లో బతుకమ్మ నుంచి ముత్తయిదువులు కలిసి బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడారు. తీరొక్క పూలు.. కోరుకున్న పూలు.. అందమైన పూలు.. రంగు రంగుల పూలు...ఆనందాన్నిచ్చే పూలు ఆహ్లాదాన్ని నింపి పూలు ఎక్కడ చూసినా పూలవనం . ఎటు చూసినా సద్దుల సంబురం. ఆదివారం సద్దుల బతుకమ్మ సందర్భంగా జిల్లా పూలవనంగా మారింది. ఆడపడుచులు రకరకాల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో సందడి చేశారు. రకరకాల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆడిపాడి ఆనందంగా గడిపారు. అనంతరం నీటి కొలను లో ఘనంగా బతుకమ్మను నిమజ్జనం చేశారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ సాగే బతుకమ్మ సంబరాల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండగ తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ లోనే ఉంది. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు .ఎన్నో బతుకమ్మ కథలు ప్రచారంలో ఉన్నాయి .రకరకాల పూలను పేర్చి అందమైన బతుకమ్మను తయారు చేశారు. తెలంగాణ ఆడపడుచులు వేడుకగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు సంబరంగా సాగాయి. ఆదివారం సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగిసాయి. తొమ్మిది రోజులు బతుకమ్మ ఆటలు ఆడి నైవేద్యాలు సమర్పించారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగిసింది. చివరి రోజు సద్దుల బతుకమ్మ అత్యంత మనోహరంగా తీర్చిదిద్దారు. తంగేడు??గునుగు పూలను భారీగా తీసుకొని వచ్చి ఆ పూలతో బతుకమ్మ ను తయారు చేశారు. అందులో గునగ పూలు ??తంగెడు పూలు ముఖ్య భూమిక ను పోషించారు. ఆ పూలను జాగ్రత్తగా ఒక రాగిపళ్ళెంలో వలయాకారంగా రంగులు మార్చుకుంటూ పేర్చారు. ముఖ్యంగా తంగేడు ఆకులు పూలు పళ్లెంలో తంగేడు పూల కట్టలు తో చక్కగా అందంగా తీర్చిదిద్దారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది అని భావించి పేర్చిన బతుకమ్మను గృహంలో దైవ స్థానంలో అమర్చి అగరొత్తుల తో అలంకరించి పూజలు నిర్వహించారు. కొత్త బట్టలు ధరించి మహిళలు గౌరీ దేవిని కీర్తిస్తూ పాటలు పాడుతూ ఆనందంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు అందరూ ప్రధాన కూడళ్లలో బతుకమ్మ ఉంచి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడుతూ ఆనందంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మగువల ఆటపాటలతో పల్లె, పట్నం ఆనందాల లోగిలిలో తేలిపోయాయి. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకుని పది కాలాల పాటు ముత్తైదువుల ఆశీర్వాదాలను అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని రఘునాథ చెరువు, కంఠేశ్వర్ ఆలయం, నాగారం, బోర్గాం, హమల్ వాడి సాయిబాబా ఆలయం, పూలాంగ్, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎల్లమ్మ గుట్ట వేడుకలు వైభవంగా సాగాయి. వెళ్లి రావమ్మా బతుకమ్మ... అంటూ మహిళలు సద్దుల సంబరాలు ఘనంగా జరిపారు.



# పట్టపగలు తీర్మాన్ పల్లి లో ఇసుక అక్రమ రవాణా

**-ఆదివారం రోజు పర్మిషన్ పేరుతో రవాణా**
**-పట్టించుకోని పోలీసులు, రెవిన్యూ అధికారులు**
**-మామూలు మత్తులో మునిగి తేలుతున్నారని సమాచారం**

ఇందల్వాయి ,బతుకమ్మ ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం నిలువ చేసినటువంటి ఇసుకను అక్రమంగా ప్రభుత్వ అనుమతి ఉందని తెలుపుతూ ప్రవేట్ కార్యక్రమాలకు వాడుకుంటూ అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన బతుకమ్మ విలేకరిపై అనుచిత వ్యాఖ్యలతో దుర్భాషలాడుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడంపై పలువురు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు, సర్పంచ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హోదాలో అక్రమాలకు పాల్పడుతూ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పేరును నాశనం చేయడానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంకణం కట్టుకున్నారనీ అదే పార్టీకి చెందిన పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు, పట్టపగలు ప్రభుత్వ అధికారులు బెదిరించి యదేచ్చగా ఇసుక .మొరం అక్రమ రవాణా చేస్తున్న పట్టించుకుంటే పట్టపగలు హత్య చేస్తామని బహిరంగంగా హెచ్చరిస్తున్నప్పటికీ వారిపై కనీస చర్యలు తీసుకోవడంలో పోలీసులు రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని తీర్మాన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు ఆరోపిస్తున్నారు, సర్పంచ్ చింతల కిషన్ ఆదేశాల మేరకే ఇసుకను పట్టపగలు అక్రమంగా రవాణా చేస్తున్నారని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతోపాటు పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు, తిరుమన్ పల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి రాము, శ్యాము ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తూ ఇసుక పర్మిషన్ పత్రాలు చూపించాలని కోరినటువంటి విలేకరులపై రౌడీయిజం చేస్తూ సర్పంచ్ కిషన్ తమవారని మీరు ఏం చేసుకున్నా తమకు సంబంధం లేదని తమకు అడ్డువస్తే నరికి వేస్తామని బెదిరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు చర్యలు తీసుకొని పట్టపగలు ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



# పర్యావరణ హిత అమ్మవారు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :నిజామాబాద్ నగరంలోని రోటరినగర్ లో పర్యావరణ హిత అమ్మవారు ఆకట్టుకుంటుంది. నిజామాబాద్ జిల్లాలోనే తొలిసారి మట్టితో తయారు చేసిన శక్తిస్వరూపం కావడంతో భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. 7వ డివిజన్ లోని సంకట విమోచన హనుమాన్ మందిర్ గరుడ సేనా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీమాత విగ్రహం భక్తులను ఆకట్టుకుంటుంది. ఇక్కడ గరికరెల్లు గడ్డితో అమ్మవారి మండపం సహజ సిద్ధమైన అలంకరణ చేశారు. మట్టితో అమ్మవారి విగ్రహాన్ని మహిషాసురమర్ధిని శాంతి స్వరూపంగా కొల్ కత్తా కళాకారులు తయారు చేశారు. పర్యావరణహితమే మన హితంగా భావించి దుర్గాప్రసాద్, శ్రీనాథ్ లు ఎంతో శ్రమించి దుర్గాదేవి మండపం అందంగా ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. నిర్వాహకులను కాలనీవాసులు అభినందిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. గత ఎనిమిది రోజులుగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. దసరా పండుగ నాడు విశేషంగా భక్తులు వస్తారని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కాలనీవాసులు కైలాష్, నరేష్, హరి, సుదర్శన్ , సుమన్, అశోక్ నిర్వాహకులను అభినందించారు.





# భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామంలో విషాదం

## బతుకమ్మ నిమజ్జనం చేయబోయి చెరువులో జారిపడి వ్యక్తి మృతి

బిక్కనూర్, బతుకమ్మ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. భిక్కనూరు మండలం తిప్పపూర్ గ్రామ శివారులోని చెరువు వద్ద బతుకమ్మ నిమజ్జనం చేయబోతూ ప్రమాదవశాత్తు కాలు జారి పడి ఆర్టీసీ డ్రైవర్ ధర్మాగల స్వామి మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం . . . బతుకమ్మ నిమజ్జనం కోసం చెరువు అంచు వరకు వెళ్లిన స్వామి బురదలో కాలు జారి నీటిలో పడిపోయారు. స్థానికులు గమనించి బయటకు తీసేలోపే ప్రాణం కోల్పోయారు. సమాచారం అందుకున్న బిక్కనూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ధర్మాగల స్వామి మృతి పట్ల గ్రామస్తులు, ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. బతుకమ్మ నిమజ్జనం వేడుకల్లో చెరువుల వద్ద అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అనిల్ అన్నారు.



# కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నాగిరెడ్డిపేట్, బతుకమ్మ : నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బంధముల నరేష్ పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, జర్నలిస్టు అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుంటోళ్ళ యాదయ్య, నాగిరెడ్డిపేట మండల ఎంఆర్పిఎస్ నాయకులు తొంట సాయిలు, మండల ఉపాధ్యక్షులు యాదగిరి, నాగరాజు తో పాటు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యాయత్నం కేసు సైతం నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం, అధికారులు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు



చేపడుతున్నప్పటికీ ఇంకా కొన్ని గ్రామాలలో

ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమని కేసును నీరుగార్చే యత్నం చేస్తున్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయని పోలీసులు దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంధముల నరేష్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అతనికి ఎమ్మార్పీఎస్ పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు. దళితులపై దాడులు పాల్పడే వ్యక్తులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని త్వరలోనే ఉన్నతాధికారులకు కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఎన్ హెచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు

# మాజీ ఎమ్మెల్యే బిగాల మద్దతు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటానికి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మద్దతు ప్రకటించారు. ఆదివారం ధర్నాచౌక్ లో ఎన్ హెచ్ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో బిగాల కూర్చొని వారి సమస్యల పరిష్కారానికి మద్దతు తెలిపారు. ఎన్ హెచ్ఎం ఉద్యోగులు ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సేవలకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత, వేతనాలు, ఇతర సౌకర్యాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఎన్ హెచ్ఎం ఉద్యోగులకు గౌరవప్రదమైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్టేట్ హెల్త్ సొసైటీ ద్వారా స్పార్ష్ విధానంలో వేతనాలు చెల్లించాలని,



2022 నుంచి పెండింగ్‌లో ఉన్న 5% ఇంక్రిమెంట్, 8% వార్షిక వేతన పెంపును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మాదిరిగా సెలవుల సదుపాయాలు కల్పించాలని, ఉద్యోగులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, ఈహెచ్ఎస్, ఈఎస్ఐ వైద్య సదుపాయాలు అందించాలని, గర్భిణీ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, ఇతర అర్హత కలిగిన సిబ్బందికి తగిన సెలవుల సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్ సీ, ఏరియర్స్ బకాయిలను చెల్లించాలని, జీవో నంబర్ 60, 1195 ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులకు వేతన సవరణ ప్రయోజనాలు కల్పించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్ హెచ్ఎం ఉద్యోగుల కృషి ఎంతో కీలకమని, వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని గణేష్ బిగాల పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలి

### రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కోనేరు సాయికుమార్ వినతి

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టీ రిజర్వేషన్ అయినందున ఎరుకల సామాజిక వర్గమైన తనకు అవకాశం కల్పించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కోనేరు సాయికుమార్ కోరారు. ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రాడ్యుయేట్ అయిన నేను మాజీ కౌన్సిలర్ గా, తెలంగాణ ఉద్యమకారుడుగా, తెలంగాణ ఉద్యమంలో మీతో పాటే పని చేయడం జరిగిందని ఎమ్మెల్యేతో తెలిపారు. ఎరుకల సామాజిక వర్గానికి అవకాశం కల్పించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనను నియమించాలని ఎమ్మెల్యేతో కోనేరు సాయికుమార్ కోరారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకొస్తానని ఎమ్మెల్యే తెలిపారన్నారు.



## మాదిగ కులాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా మాదిగ కులాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా గుర్రాల మహేష్, ప్రధాన కార్యదర్శి రాజ్ గగన్, కోశాధికారిగా సి. హెచ్. భూమన్న, వ్యవస్థాపక అధ్యక్షులుగా కోటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులుగా సీ.ఎస్.గంగాధర్, జె.గంగయ్యలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఆశీర్వాదం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసిన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను మాదిగలు, ఉప కులాల వారికి అందుతుంటే మాలలు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం జరిగిన వర్గీకరణ ఫలాలను రోస్టర్ ప్రకారం దక్కడం లేదని, దాని కోసం మాలలు చేస్తున్న ఉద్యమం వ్యర్థమన్నారు. రోస్టర్ పాయింట్ విషయంలో ప్రభుత్వం పక్కాగా అమలు చేసి అత్యంత వెనుకబడిన దళిత కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## వరి కొనుగోలు కేంద్రంలో ప్రారంభించిన సొసైటీ చైర్మన్ శివా నందు పటేల్



జుక్కల్, బతుకమ్మ : జుక్కల్ మండలంలోని కేమ్రాజ్ కల్లాలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ దేశ ఆధ్వర్యంలో పీఏసీఎస్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ శివానంద్ పటేల్, ఏఎంసీ చైర్మన్ సౌజన్య రమేష్, సర్పంచ్ చంద్రకళ సాయిలులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాయి గౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మనోహర్ పటేల్, మాజీ సర్పంచ్ రాములు సౌకర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య



వెబ్ డెస్క్, బతుకమ్మ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పా ల్వంచలో సివిల్ సప్లై శాఖ గ్యాస్ గోడౌన్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనా రాయణ ఓ లాడ్జిలో డిప్యూటీ తహసీల్దార్ అనంతలక్ష్మీనారా యణ ఆత్మహత్య చేసుకు న్నారు. సూసైడ్ నోట్‌లో పలువురి పేర్లు ప్రస్తావించగా, కోటి రూపాయలు డిమాండ్ చేశారంటూ ఆరోపించారు. తన మృతికి కంప్యూటర్ ఆపరేటర్ రజిత, నాయిని రా జేష్, 10 టివి రిపోర్టర్ నాగచంద్ర, ఫ్రైంనైన్ రిపోర్టర్ కలీం, టీవీ 9 రవి, బిగ్ టివి వెంకన్న అని రాసారు. కానీ అసలు పేరు బిగ్ టివి నాగే శ్వరరావు కారణమంటూ ఆత్మహత్య లేఖలో పేర్కొన్నారు. పైన పేర్కొన్న అందరూ కలిసి మృతుడి ని కోటి రూపాయలు అడిగారని, లేని పక్షంలో కంప్యూటర్ ఆపరేటర్ రజిత తో సెక్స్ వుల్ అరాచ్ మెంట్ చేస్తున్నానని తనపై ఉన్నతాధికారులు కు ఫిర్యాదు చేసినట్లు మృతుడు లక్ష్మీ నారాయణ సూసైడ్ నోట్ లో పేర్కొన్నారు.

## జుక్కల్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ



జుక్కల్, బతుకమ్మ: జుక్కల్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ పండుగ ఆడుతూ తిరుగుతూ వైభవంగా సద్దుల పండుగను బతుకమ్మ పండుగన ఘనంగా నిర్వహించారు.

## పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గించడంలో గుర్రపు స్వారీ ఎంతో మేలు.. అధ్యయనంలో వెల్లడి..



వెబ్ డెస్క్, బతుకమ్మ:అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షుట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఆటిజంతోపాటు ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లల్లో గుర్రపు స్వారీ, గుర్రాలకు సంబంధించిన ప్రత్యేక కార్యకలాపాలు హైపర్‌యాక్టివిటీని తగ్గించడంలో, భావోద్వేగాలను నియంత్రించడంలో, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయపడతాయని పరిశోధకులు గుర్తించారు. కొంతమంది ఆటిజం పిల్లల్లో అధిక చురుకుదనం, చిరాకు, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం వంటి అంశాలు సవాలుగా మారుతుంటాయి. సాధా రణ చికిత్సలు అందరికీ ఒకే విధంగా పనిచేయకపోవడంతో, ప్రత్యా మ్నాయ సహాయక విధానాలపై పరిశోధకులు దృష్టి సారిస్తున్నారు. అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ మద్దతుతో నిర్వహించిన ఈ అధ్యయనం పీడియాట్రిక్స్ వైద్య జర్నల్‌లో ప్రచురితమైంది.

## ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



ఇందూర్, బతుకమ్మ : నగరంలోని నాందేవాడలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్జం సుజాత మాట్లాడుతూ భారత రా జ్యాంగాన్ని కాపాడుకుందాం మహిళల ఆత్మగౌరవాన్ని నినబెట్టుకుం దామని, హింస లేని సమాజానికై పోరాడుదామన్నారు. దేశంలో జరుగుతున్నటువంటి సర్ పోరాటంలో ఎంతో మంది మహిళలు, యువతి, యువకులు కుటుంబాలను వదులుకొని శాంతియుతంగా నిరసన చేస్తుంటే, నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని పూజిస్తే మరోపక్క మహిళలపై హింసాత్మకంగా దాడులు చేస్తూ మహిళల్నీ, మహిళా జర్నలిస్టులపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారికి కఠినమైన చర్యలు తీసుకోనీ శిక్షించాల్సింది పోయి ప్రమోషన్లు ఇచ్చి భారతదేశా పరువు తీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనదని, ఈ ప్రభుత్వానికి గనక బుద్ధి చెప్పకపోతే రేపు రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దారుణాలు ఎన్ని ఘోరాలు చూడాల్సి ఉంటుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. హింస లేని సమాజం రావాలంటే పోరాటం ఒక్కటే మార్గమని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదం స్ఫూర్తితో ముందుకు వెళ్లి భారతదేశాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐద్వా నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అనిత, సభ్యులు అరుణ , సుమ, దీపికా, శైలజ, నీలిమ, లక్ష్మి, శ్రీదేవి, శారదా తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల్లో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్‌లో భారీ విద్యుత్ దీపాల అలంకరణతో అద్భుతంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఆయన సందర్శించారు. మండపాన్ని అందంగా, ఆకట్టుకునే విధంగా విద్యుత్ దీపాలతో అలంకరించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. నగరంలో ఇంత అద్భుతంగా దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం హనుమాన్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ 23వ డివిజన్ అధ్యక్షులు జక్క మహేష్ ఆహ్వానం మేరకు అక్కడ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.

## 1 న నిజామాబాద్‌లో మాదిగ మహారాజుల శోభాయాత్ర



నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా కేంద్రం లో జరిగే మాదిగ మహారాజ్ ల శోభయాత్ర పోస్టర్ లను విశారాధన్ మహారాజ్ ఆవిష్కరించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా ఎంజేఎస్, డీఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. నవంబర్ 1న నిజామాబాద్ జిల్లా కేంద్రం లో మాదిగ మహారాజుల శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించాలని డా. విశారదన్ మహారాజ్ జిల్లా ముఖ్య నాయకులకు సూచనలు చేశారు .. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, ఎంజేఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# మాజీ ముఖ్యమంత్రి అంజయ్య జీవితం స్ఫూర్తిదాయకం

**. . అంజయ్య విగ్రహానికి నివాళులర్పించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**





హైదరాబాద్, తుకమ్మ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టి. అంజయ్య 40వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని లుంబిని పార్క్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సామాన్య కార్మికుడిగా తన జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యున్నత పదవిని చేపట్టిన టి. అంజయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ నిరంతరం ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా అంజయ్య గుర్తింపు పొందారని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మనసును చూరగొన్న నాయకుడిగా అంజయ్య నిలిచారని పేర్కొన్నారు. పేదల పెన్నిధిగా పేరుపొందిన ఆయన, ప్రజల సమస్యలను ఓపికగా వింటూ, విమర్శలను సైతం సహనంతో స్వీకరించే వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నారని కొనియాడారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ సామాన్య ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన అంజయ్య జీవితం నేటి తరం నాయకులకు మార్గదర్శకమని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజలతో మమేకమై సేవ చేయడం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి విలువలను ఆయన జీవితం నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, వి. హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు పాల్గొని టి. అంజయ్యకు నివాళులర్పించారు.

# ఇందల్వాయిలో ఘనంగా సద్దుల బతుకమ్మ...

**-పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా మణులు**



ఇందల్వాయి అక్టోబర్ 18 బతుకమ్మ ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామం తో పాటు గన్నారం, తదితర గ్రామాలలో ఆదివారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు గ్రామంలో ఆదివారం సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా ఎంతో భక్తిశ్రద్ధతో ఘనంగా నిర్వహించారు, గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ లోకని గంగమని గంగారం, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ రియాజ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాలతో, డీజే సౌండ్ తో బతుకమ్మలను ఊరేగించారు, మహిళ మణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ అభివృద్ధి కమిటీ తో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు తగు చర్యలు తీసుకున్నారు, ఇందల్వాయి తో పాటు గన్నారం తదితర గ్రామాలలో సదుల బతుకమ్మ వేడుకలను నిర్వహించగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు, ఇందల్వాయి గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి ఆలయం నుండి మొదలుకొని పెద్ద హనుమాన్ గల్లి నుండి మున్నూరు కాపు సంఘం, గంగపుత్ర సంఘం, ముదిరాజ్ సంఘం తదితర ప్రధాన విధులకుండా బతుకమ్మ లను అత్యాత భక్తిశ్రద్ధలతో ఊరేగించారు, అనంతరం గ్రామంలోని దుర్గామాత విగ్రహం ముందు బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ... వెళ్లి రావమ్మా ఉయ్యాలో అంటూ మహిళలు తెలంగాణ సంస్కృతిని వివరిస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ మహా ర్యాలీని ఘనంగా నిర్వహించారు, సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు, ఎస్సై సుమలత ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకని గంగామణి గంగారం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ రియాజ్, వైస్ చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, తెలు రాములు, బాగిర్తి నారాయణ, సుదర్శన్ బండి, తుమ్మల సత్యం, మెచ్చే సాయిలు, కుమ్మరి గణేశ్, సకలి పెద్దన్న తోపాటు గ్రామ పెద్దలు గ్రామ యువకులు,స్వాములు తదితరులు పాల్గొన్నారు

# నల్లవెల్లి రైతులకు అండగా ఎమ్మెల్యే..

**-రీ సర్వేకు రూరల్ ఎమ్మెల్యే ఆదేశం**

**-డబుల్ రైల్వే లైన్ కోసం భూములు కోల్పోతున్న రైతుల పక్షాన ఎమ్మెల్యే..**



ఇందల్వాయి ,బతుకమ్మఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామ సమీపంలో రైల్వే ట్రాక్ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో భూములు కోల్పోతున్న పలువురు రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి ఆదివారం క్యాంపు కార్యాలయంలో తీసుకువచ్చారు. రైల్వే ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతుల వివరాలను సంబంధిత అధికారులు పత్రికా ప్రకటనలో తప్పుగా ప్రచురించారని, వాస్తవానికి తమకు ఎక్కువ భూమి ఉన్నప్పటికీ తక్కువ విస్తీర్ణాన్ని నమోదు చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తప్పిదం వల్ల తమకు రావాల్సిన నష్టపరిహారం తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని కోరారు. అన్యాయం జరగకుండా పరిహారం వచ్చేలా చొరవ చూపాలని ఎమ్మెల్యేను కోరారు. రైతుల విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆర్డీఓతో ఫోన్‌లో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి రీ సర్వే నిర్వహించాలని, భూముల వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి అర్హులైన నిర్వాసిత రైతులకు న్యాయంగా, తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో నల్లవెల్లి సింగిల్ విండో చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం పంపిణీ

**రూ. 5 లక్షల చెక్కును అందజేసిన ప్రభుత్వ సలహాదారు,కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ**



భీంగల్, బతుకమ్మ : భీంగల్ మండల కేంద్రంలో ఇటీవల సుధాకర్ (60) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి బలవన్మరణం చెందగా?బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. భీంగల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుని సతీమణి సరోజ, కుమారుడు శ్రీనివాస్ లకు ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి,?కలెక్టర్ ఇలా త్రిపాఠిల చేతుల మీదుగా రూ. 5లక్షల చెక్కును అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, భీంగల్ మున్సిపల్ చైర్మన్ నాగమణి,రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తహసీల్దార్ కిరణ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నగర్‌లో దీపోత్సవం

**దీపాల వెలుగుల్లో ఆధ్యాత్మిక శోభను**

భీమ్ గల్, బతుకమ్మ :దీపం జ్ఞానానికి, పవిత్రతకు, దైవిక శక్తికి ప్రతీక అని నంభి మహేష్ పంతులు అన్నారు. .పట్టణం లోనిఅయ్యప్ప నగర్‌లో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారి సన్నిధిలో దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిం చారు. దీపాల వెలుగులతో అమ్మవారి ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. భక్తుల అమ్మవారి నామస్మరణలు, భక్తిగీతాలతో పరిసర ప్రాంతమంతా భక్తిమ యంగా మారింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించగా, సాయంత్రం ప్రత్యేక పూజలు, దీపారాధన చేపట్టారు. అర్చకులు నంబి మహేష్ గురూజీ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి అమ్మవారికి భక్తిపూర్వకంగా తమ మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు నంబి మహేష్ గురూజీ మాట్లాడుతూ ..జ్ఞానజ్యోతిని వెలిగించడం ద్వారా చీకటిని తొలగించి వెలుగును ప్రసాదించే దీపం మన జీవితాల్లో అజ్ఞానాన్ని తొలగించి వెలిగించాలనే ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. అమ్మవారి ఆరాధనతో మనసుకు ప్రశాంతత, కుటుంబాల్లో సుఖశాంతులు కలగాలని భక్తులు ప్రార్థించాలని సూచించారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధించడం ద్వారా స్త్రీశక్తి గొప్పతనాన్ని, ధర్మ విజయాన్ని స్మరించుకుంటామని తెలిపారు. భక్తులందరూ ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొని ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని కోరారు. దీపోత్సవం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో వెలిగించిన దీపాలు భక్తులలో భక్తిభావాన్ని నింపాయి. లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని,



ప్రజలందరిపై దుర్గామాత కరుణాకటాక్షాలు ఉండాలని భక్తులు నవరాత్రి ఉత్సవాల సందడి అయ్యప్ప నగర్‌తో పాటు పరిసర కాలనీల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

# తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత

**ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**యాసంగిలో వరి సాగు చేసి ఇబ్బందులు పడవద్దని రైతులకు హితవు**

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఎల్ నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియక జలాశయాలలో నీటి నిల్వలు చేరని కారణంగా ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. భీంగల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పాల్గొన్న సందర్భంగా స్థానిక రైతులను ఉద్దేశించి సుదర్శన్ రెడ్డి పలు సూచనలు చేశారు. వర్షాభావం వల్ల భూగర్భ జలాలు సైతం గణనీయంగా పడిపోతున్నాయని, మునుముందు పంటల సాగుకు సరిపడా విద్యుత్ సరఫరా



చేసేందుకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా సాగు జలాలు అందించామని, పూర్తి స్థాయిలో కరెంటు సరఫరా చేసి పంటలను కాపాడుకున్నామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఎల్ నినో వల్ల తీవ్ర విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరులను పూర్తిగా తాగునీటి అవసరాల కోసమే వినియోగించాల్సిన ఆవశ్యకత నెలకొనిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత యాసంగిలో వరి పంట వేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వరి వేసుకుంటే సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున తక్కువ నీటితో సాగయ్యే కూరగాయలు, పప్పు దినుసు పంటల వైపు దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,భీంగల్ మున్సిపల్ చైర్మన్ నాగమణి, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,తహసీలార్ కిరణ్,నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, స్థానిక రైతులు ఉన్నారు.

## రైల్వే బ్రిడ్జి ట్రాఫిక్ డైవర్షన్‌ను

# దీపావళి వరకు వాయిదా వేయాలి

**పండుగల వేళ ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దు**

**నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**

నిజామాబాద్ సిటీ బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని విజయ టాకీస్ పక్కన ఉన్న రైల్వే బ్రిడ్జి విస్తరణ పనుల్లో భాగంగా ఆదివారం నుంచి అమలు చేస్తున్న ట్రాఫిక్ డైవర్షన్‌ను దీపావళి పండుగ వరకు వాయిదా వేయాలని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. దసరా పండుగకు కేవలం మూడు రోజుల ముందు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి??నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో నిజామాబాద్‌కు వచ్చి పండుగ కొనుగోళ్లు చేస్తుంటారని తెలిపారు. ఇప్పటికే నగరంలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో కొత్తగా ట్రాఫిక్ ఆంక్షలు విధించడం ప్రజలకు మరింత ఇబ్బందికరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్




డైవర్షన్ కారణంగా వ్యాపారులు??చిరు వ్యాపారులు??వాహనదారులు??పండుగ కొనుగోళ్ల కోసం వచ్చే కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. పండుగల సమయంలో ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు??వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులకు మేము వ్యతిరేకం కాదని??కానీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలి అని గణేష్ బిగాల స్పష్టం చేశారు. పోలీసు అధికారులు??రైల్వే శాఖ అధికారులు సమన్వయంతో చర్చించి??దసరా , దీపావళి పండుగలు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ డైవర్షన్‌ను వాయిదా వేయడంతో పాటు??బ్రిడ్జి విస్తరణ పనుల విషయంలో తగిన ప్రణాళిక రూపొందించాలని కోరారు. ప్రజల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలని??పండుగల సమయంలో ప్రజలను ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులకు గురిచేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని గణేష్ బిగాల డిమాండ్ చేశారు.

**టాఫిక్‌ను పునరుద్ధరించినందుకు సీపీకి ధన్యవాదాలు**

నిజామాబాద్ పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జ నిర్మాణ పనుల ఎక్స్ టెన్షన్‌లో భాగంగా ట్రాఫిక్‌ను వన్ వే చేసిన విషయం నగర ప్రజలందరికీ తెలిసిందే. ఆదివారం గణేష్ బిగాల సమస్యను గుర్తించి అక్కడికి వెళ్లి మీడియా ముఖంగా తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన వెంటనే బిగాల అక్కడికి వెళ్లి ప్రజల సమస్యను గుర్తించి సిపి దృష్టికి తీసుకొచ్చారు. దసరా వరకు లేదా వీలైతే దీపావళి వరకు దీన్ని యథావిధిగా కొనసాగించాలని విన్నవించిన వెంటనే పునరుద్ధరించినందుకు సీపీ సాయి చైతన్యకి, పోలీసు అధికారులందరికీ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

**- 2010-2011 ఎస్ఎస్ సి బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ...**

రుద్రూర్, బతుకమ్మ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయం వద్ద 2010-2011 ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు కలిసి భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వివాహకులు, సభ్యులు, ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డీ వ్యాపారులపై పోలీసుల దాడులు...

**- రూ.74.50 లక్షల నగదు, ప్రామిసరీ నోట్లు స్వాధీనం...**

రుద్రూర్ (పోతంగల్) బతుకమ్మ న్యూస్ : సీపీ ఆదేశాల మేరకు కోటగిరి పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సుమారు పది ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.74 లక్షల 50 వేల నగదుతో పాటు పలు ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న నగదు, ప్రామిసరీ నోట్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులను విచారించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురిపై చీటింగ్, మనీ లెండర్స్ చట్టంలోని నిబంధనల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్సై వివరించారు.



## యువకుడి అదృశ్యం.. కేసు నమోదు..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన టాక్లి శ్రీకర్ (20) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. బోధన్‌లోని ఓ రైస్‌మిల్లులో పనిచేస్తున్న శ్రీకర్ శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతడి తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



**నిజామాబాద్ కేంద్ర కారాగారంలో**

## ఘనంగా బతుకమ్మ సంబరాలు




నిజామాబాద్ క్రైం , బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కేంద్ర కారాగారంలోని మహిళా ముద్దాయిలు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందానికి చెందిన కళాకారులు సవిత, మీనాలు మహిళా ముద్దాయిలకు బతుకమ్మ గేయాలను లయబద్ధంగా ఆలపిస్తూ, తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అనుగుణంగా బతుకమ్మ పాటలు, ఆటలపై అవగాహన కల్పిస్తూ, మార్గనిర్దేశం చేశారు కళాకారుల గేయాలతో కారాగార ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ బద్ధంగా వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను కారాగారంలో నిర్వహించడం ద్వారా మహిళల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించ డంతో పాటు, వారిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు అవకాశం కలిగిందని జిల్లా జైలు సూపరింటెండెంట్ ఈ సందర్భంగా హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల నిర్వహణకు తోడ్పాటును అందించిన కళాకారులు సవిత, మీనా లను సత్కరించారు.

## లింబాద్రి నరసింహస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ సలహాధారు

భీమ్ గల్, బతుకమ్మ ౹౹అధికారిక పనులపై భీమ్ గల్ పర్యటనకు వచ్చిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి ఆదివారం శ్రీలింబాద్రి నరసింహస్వామిని దర్శించుకొన్నారు.



ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకొన్నారు . స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నంభి పార్థసారథి,అర్చకులు సుదర్శన్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులకు ఆశీర్వచనమునిచ్చి, శేష వస్త్రంతో సన్మానించారు. సుదర్శన్ రెడ్డి తో పాటు మాజీ డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ లు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.

# అంధకారంలో బతుకమ్మల నిమజ్జనం

### లింగాపూర్ చెరువు వద్ద అంధకారం.. టార్చ్ లైట్లే దిక్కు!

### 2 నుంచి 3 కిలోమీటర్ల మేర అంధకారంలో మహిళలకు అవస్థలు

కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా కేంద్రం లో బతుకమ్మ వేడుకలలో చివరి గట్టమైన నిమజ్జనం అంధకారంలో నిర్వహించుకోవలిసిన దుస్థితి ఎదురయింది. పెద్ద చెరువు, లింగాపూర్ చెరువు వద్ద లైట్లు ఏర్పాటు చేయడం లో అధికారయంత్రాంగం విఫలం అయింది. బతుకమ్మ వేడుకలకు విధి దీపాలు ఏర్పాటు చేసి, బతుకమ్మలు ఆడే చోట హైళోజిన్, ఫ్లడ్ లైట్ లు, నిమజ్జనం చేసే చోట వెలుగులు నింపాలని ప్రైవేట్ కాంట్రాక్టర్ కు అప్పగించిన ఏర్పాటు చేయకపోవడం ఈ పరిస్థితి తప్పలేదు.
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లింగాపూర్ చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పండగ వేళ అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరింది. పవిత్రమైన బతుకమ్మ వేడుకలకు విచ్చేసిన వేలాది మంది ఆడపడుచులు, ప్రజలకు కనీస మౌలిక వసతులు, తాగునీరు, రక్షణ కల్పించడంలో పాలకవర్గం, మున్సిపల్ యంత్రాంగం దారుణంగా విఫలమయ్యాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, 9వ



వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండగ సాగుతున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు నిత్యం నానా ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లింగాపూర్ చెరువు వద్ద ఎలాంటి మున్సిపల్ బందోబస్తు గానీ, రక్షణ చర్యలు గానీ లేకపోగా.. కనీస లైటింగ్ ఏర్పాట్లు కూడా చేయలేదు. చెరువు పరిసర ప్రాంతాలన్నీ పూర్తిగా అంధకారంలో చిక్కుకుపోయాయి. చెరువు నుంచి ఏకంగా రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం వరకు ఎక్కడా కనీస విద్యుత్ లైట్లు లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. సుమారు 15 వందలకు పైగా ప్రజలు, పిల్లాపాపలతో వచ్చిన ఆడపడుచులు దారి పొడవునా వెలుతురు లేక తీవ్ర అవస్థలు పడ్డారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. చీకట్లో ప్రజలు టార్చ్‌లైట్లు, సెల్ ఫోన్ లైట్ల వెలుతురులోనే వనభోజనాలు ముగించుకుని ముందుకు సాగాల్సి వచ్చింది. గతంలోనూ చీకటి కారణంగా చెరువులో నిమజ్జనం చేసే సమయంలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నప్పటికీ, అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదని నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల భద్రతను, ప్రజల ప్రాణాలను పూర్తిగా గాలికి వదిలేసి అధికారులు ప్రేక్షక పాత్ర వహించారని మండిపడ్డారు. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన కాంట్రాక్టరుపై, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాషాయ జెండా గెలుపును ఓర్చుకోలేక నిధులు విడుదల చేయడం లేదు

### ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరు

### అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఇందూరులో కాషాయ జెండా గెలుపును ఓర్చుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ అర్బన్ కు స్పెషల్ ఫండ్ కోసం ప్రభుత్వానికి అనేకసార్లు లేఖలు రాసిన స్పందించలేదని, చివరికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. స్పెషల్ ఫండ్ కేటాయిస్తే నియోజకవర్గ అభివృద్ధి సులువుగా అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులపై కూడా అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒక్కటి కూడా రాని నియోజకవర్గం ఇందూరు ఒకటేనని చెప్పారు. సమస్యను మంత్రి పొంగిలేటి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. దీంతో ఇటీవల అర్బన్ లోని సౌత్ మండల అర్హులకు ఇళ్లను కేటాయించాలని గుర్తు చేశారు. అలాగే స్థలం లేని వారికి హైదరాబాద్ మాదిరిగా టవర్లు నిర్మించి ఇవ్వాలని చెప్పినట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ధన్ పాల్ స్పష్టం చేశారు. అవసరపు మాటలు మాట్లాడటమే తప్ప అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ఆలోచించడం లేదవి విమర్శించారు.

### ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరు

ఇందూరు ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరైనట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. కేంద్రమంత్రి నితిన్ గట్కారితోపాటు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఖిల్లా రామాలయ అభివృద్ధి పై అనేక సార్లు లేఖలు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రోడ్లు భవనాల శాఖ అధికారులను, రోప్ వే కంపెనీ ప్రతినిధులను పంపడం సంతోషకరమన్నారు. చత్రపతి శివాజీ గురువు సమర్ధ రామదాసు నిర్మించిన చారిత్రాత్మక కట్టడం ఖిల్లా రామాలయం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దాశరథి కృష్ణమాచార్యులు జైలు శిక్షణ అనుభవిస్తూ "తెలంగాణ నాకోటి రతనాల వీణ " అని రాసిన గొప్ప చరిత్ర కలిగిన ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరు కావడం సంతోషకరమన్నారు. పర్యాటక స్థలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సుమారు రూ.35 కోట్ల నిధులతో రోప్ వే నిర్మాణం కానుందని, ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పాలించిన పాలకులు రామాలయ అభివృద్ధిని మరిచారన్నారు. మోదీ ప్రభుత్వం చారిత్రక కట్టడాలపై ప్రత్యేక దృష్టి వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే పర్వతమాల పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ఖిల్లా రామాలయ అభివృద్ధి కొరకు గతంలో కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. దీంతో రోప్ వే మంజూరైనట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, మఠం పవన్, రాము, విజయ మల్లేష్ యాదవ్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి మురళి, సుమిత్ర కిషోర్, బంటు ప్రీతి ప్రవీణ్, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చ అధ్యక్షుడు వంశీ, యువ మోర్చ రాష్ట్ర సహ కోశాధికారి విజయ్, ఎస్సీ మోర్చ పురుషోత్తం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## చిల్డ్రన్స్ ఫ్రీ హెల్త్ మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్

### 100 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ,





భీమ్‌గల్, బతుకమ్మ : మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఆదివారం నిజామాబాద్ కు చెందిన ఆర్యన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిల్డ్రన్స్ ఫ్రీ హెల్త్ క్యాంప్ సక్సెస్ అయ్యింది.గ్రామ సర్పంచ్ ఎంఏ.సమీర్,వార్డు సభ్యుడు ఎండీ నదీమ్ చొరవతో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అబ్దుల్ సమద్ ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సమీర్, వార్డ్ మెంబర్ నదీమ్ లు మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు వైద్య సేవలు అందు బాటులోకి రావడం ఎంతో ఉపయో గకరమని తెలిపారు. ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.తన కుమార్తె ఆరోగ్యం బాగోలేని సమయంలో డాక్టర్ అబ్దుల్ సమద్‌ను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించగా, మెరుగైన వైద్య సేవలు అందాయని వార్డు సభ్యుడు ఎండీ నదీమ్ తెలిపారు.ఈ అనుభవంతో బాబాపూర్ గ్రామంలోని చిన్నారులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించాలని డాక్టర్‌ను కోరినట్లు చెప్పారు. తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు డాక్టర్ అబ్దుల్ సమద్‌కు, ఆయన వైద్య బృందానికి గ్రామస్థులు, మైనార్టీ వర్గాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం డాక్టర్. సమద్ మాట్లాడుతూ
వార్డు సభ్యుడు ఎండీ నదీమ్ ఆహ్వానం మేరకు బాబాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. చిన్న గ్రామమైనప్పటికీ శిబిరానికి విశేష స్పందన లభించిందని, సుమారు 100 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలకు అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల అధ్యక్షుడు ఎం.ఏ.కలీం,మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్ సలీం, మైనార్టీ ఉపాధ్యక్షులు హకీమ్, నవీద్, ఉప సర్పంచ్ మంద గోవర్ధన్,పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్‌ఎం ఉద్యోగుల జీతాలు తగ్గించడం అన్యాయం

### కేంద్రం నిధులు ఇచ్చినా వేతనాల్లో కోతలు పెట్టడం సరికాదు

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, బతుకమ్మ : నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్‌ఎం) ఉద్యోగుల జీతాలు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో 1195 తేవడం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఎన్ హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి ఆదివారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల ఉద్యోగులుంటే వారిలో కొంతమంది వేతనాలు రూ. 4 వేల నుంచి రూ.5 వేలు తగ్గించారని అన్నారు. ఒక వైపు ధరలు పెరుగుతూ, కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని.. ద్రవ్యోల్బణం నానాటికి పెరుగుతూ ఉంటే ఉద్యోగుల జీతాలు తగ్గిస్తారా అని ప్రశ్నించారు. కొందరు ఉద్యోగుల జీతాలు తగ్గించి మరికొందరి వేతనాలు మాత్రం పెంచారని.. ఉద్యోగుల పట్ల ఇంత వివక్ష ఎందుకని ప్రశ్నించారు. ఉద్యోగుల వేతనాల కోసం కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఎన్ హెచ్‌ఎం ఉద్యోగుల శ్రమను దోచుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్‌ఎం ఉద్యోగుల విషయంలో ఏం జరిగిందో రివ్యూ చేసి ఉద్యోగుల జీతాలు పెంచాలని హెల్త్ మినిస్టర్ కు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు.
ఉద్యోగులకు ఏటా 5 శాతం జీతాలు పెంచాలని కేంద్ర నిబంధనల్లో ఉన్నప్పటికీ జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదన్నారు. దేశంలోని ఏడు రాష్ట్రాల్లో ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారని.. అందులో కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్ కూడా ఉందన్నారు. ఏపీలో 30 శాతం జీతాలు పెంచడంతో పాటు రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీలో తీర్మానం చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులకు ఇవ్వాల్సిన నిధులను పక్క దారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఉద్యోగులందరి జీతం పెంచి.. రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఎన్ హెచ్‌ఎంలు ఎంతో కీలకమని అన్నారు. వ్యాక్సినేషన్ తో



పాటు రాష్ట్ర ప్రజలకు స్థానికంగా వైద్య సేవలు అందిస్తున్నామని గుర్తు చేశారు. ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులు ఒక్క రోజు పని మానేస్తే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ దెబ్బ తింటుందనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. వేతనాల తగ్గింపు పై ఉద్యోగుల ధర్నా చేస్తామని కోరినా పర్మిషన్ ఇవ్వడం లేదన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వారికి అపాయింట్ మెంట్ కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే తాము రంగంలోకి దిగి పెద్ద ఎత్తున వారి తరఫున ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.